సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-ముండ్లమూరు : జిల్లాస్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో మేధామాటికల్ మోడలింగ్ టీమ్ నందు జిల్లాస్థాయిలో ముండ్లమూరు ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థి అనమలమూరి గీతేంద్ర జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి ప్రతిభ సాటాడు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, డిఇఓ.పి రమేష్‌లు ఆ విద్యార్థిని అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. అదేవిధంగా రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు, ఆర్ శ్రీ విద్యలు అవార్డు అందజేసి అభినందించారు. విద్యార్థిని అభినందించిన వారిలో బి లక్ష్మీ నారాయణ, ఎన్ సుజాత, రమ్యశ్రీ, ఎం.నరసింహారావు, సిహెచ్ యమలేశ్వరరావు, పి.జానకి రామయ్య, ఎస్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం.తులసి, బి.వేణుగోపాల్, టి అశ్విని, ఎం హరిబాబు, ఎం.శివ నాగేశ్వరి, జి గ్రేస్ ఇవాంజెలిన్, సిహెచ్ అనూరాధ, ఆర్.రాఘవరావు, పి.వెంకటేశ్వర్లు, వై చాంద్‌భాష, వైవి.సుబ్బారావు, కే.రామారావు, సిహెచ్ ఎలీషా పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

లోకేష్ పాదయాత్రలో 'పువ్వాడి'

విశాలాంధ్ర-పామూరు : టిడిపి జాతీయ ప్రధానా కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో గురువారం మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. పాదయాత్రలో లోకేష్ బాబుకు వస్తున్న ప్రజాదరణ తట్టుకోలేక వైసీపీ ప్రభుత్వం కేసు నమోదు చేయించడం టిడిపి నాయకులపై దాడులకు దిగడం జరుగుతుందని, 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతున్నారని పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

కనిగిరి వైసీపీ టికెట్ కేటాయింపులో ప్రత్యామ్నాయ బీసీ అభ్యర్థిపై అధిష్టానం ఆరా..?

ఎమ్మెల్యే బుర్ర, జెడ్పీటీసీ దద్దాలపై చర్చ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : శాసనసభ ఎన్నికలు త్వరలో రానున్నాయని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కనిగిరి నియోజకవర్గ సంబంధించి అధికార పార్టీ వైయస్సార్సీపీలో అభ్యర్థిత్వంపై వస్తున్న ప్రచారాలు రోజురోజుకు రాజకీయ పరిశీలకులను సైతం ఆలోచనలు పడేస్తున్నాయి. తొలుత కనిగిరి నియోజక వర్గానికి వైయస్సార్సీపి అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న ప్రస్తుత శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ తనదే టికెట్ అని నేను జిల్లాలో అందరికీ పార్టీ టికెట్లు తన చేతుల మీదుగా ఇవ్వాల్సి ఉంటుందని భరోసా ధీమాతో పత్రికా సమావేశాల్లో పేర్కొన్న బుర్రకు, ఆదిలోనే హంస పాదు, అన్నట్లు వైయస్సార్సీపి రాజకీయం తయారైంది. బిసి యాదవ్ వర్గానికి చెందిన బుర్ర అభ్యర్థిత్వంపై కూడా అనేక మేఘాలు కమ్ముకున్నాయి. అందులో ప్రధానంగా తాజాగా బుర్ర సామాజిక వర్గానికి చెందిన కనిగిరి నియోజకవర్గానికి చెందిన, జడ్పీటీసీ దద్దాల నారాయణ పోటీపడేందుకు సిద్ధమవుతున్నా డని తెలిసింది. అంతేకాక కనిగిరి నియోజకవర్గంలో బుర్రపై రగులుతున్న అసంతృప్తి జ్వాలను అధిష్టానంతో పాటు నిన్న మొన్నటి వరకు జిల్లా వైయస్సార్సీపి రాజకీయాల్లో చక్రం తిప్పిన బాలినేని సైతం బుర్ర అభ్యర్థిత్వంపై ఆలోచనలో పడినట్లు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గ రాజకీయాల్లో బుర్రపై అసమ్మతి కలిగిన నేతలందరూ బుర్ర వ్యవహార శైలిని అధిష్టాన దృష్టికి తీసుకుపోగా వైయస్సార్సీపి టికెట్ ఈసారి ఇవ్వటంలో ఆచి తూచి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ప్రకాశం జిల్లాలో బీసీలకు ఇవ్వదలుచుకుంటే కనిగిరి నియోజకవర్గంలో బుర్రకు ప్రత్యామ్నాయంగా మరో బీసీ నాయకుడు, జడ్పీటీసీ అయినా దద్దాల నారాయణ పేరును కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్వేలో పొందుపరిచినట్లు ఆ పార్టీకి చెందిన ప్రధాన సామాజిక వర్గాలు వ్యాకలించు కోవడం కూడా దద్దాలకు కలసి వచ్చిన విషయంగా రాజకీయంలో అనుభవం ఉన్నవారు. నియోజకవర్గంలో విస్తృత ప్రచారాన్ని చర్చగా పెట్టారంటే అధిష్టానం కూడా ఆ దిశలో పరిశీలన చేస్తున్నట్లు నియోజకవర్గ రాజకీయాల్లో తలపండిన ద్వితీయ శ్రేణి నాయకుడు పేర్కొనడం విశేషం. అదేవిధంగా అయితే తమ పేర్లను బయటకు పొక్కకుండా లోపల అధిష్టానం దృష్టికి తమ పేర్లను కూడా చేరవేసినట్లు కనిగిరి నియోజకవర్గం చెందిన బీసీ నాయకుడు ఒకరు వెల్లడించారు.

జిల్లాలో ఒక స్థానాన్ని బీసీలకు పార్టీపరంగా కేటాయించ దలుచుకుంటే కనిగిరి నియోజక వర్గంలో ఎవరు బీసీలలో మెరుగు అవుతారని అధిష్టానం వివిధ అంశాలతో రహస్య సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిసింది. దీనికి తోడు వైయస్సార్సీపి వ్యవస్థాపకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల కాలంలో కుప్పం పర్యటన సందర్భంగా తాను స్థానికులకే ప్రాధాన్యత ఇస్తానని వెల్లడించడంతో స్థానికే తరుదు అయినా బుర్రకు తాము ప్రత్యామ్నా యంగా దీటైన వ్యక్తులుగా రంగంలో ఉండగలుగుతామని టికెట్ రేస్‌లో ఉన్న బీసీ అభ్యర్థుల అనుయాయులు ద్వారా అందిన సమాచారం. మొత్తానికి పార్టీ టికెట్టు ఎవరికిస్తుందో ఏమోగానీ ప్రత్యామ్నాయంగా పోటీకి సై అంటున్న వారు రోజురోజుకు పెరుగుతున్నారు.

కలెక్టరేట్ వద్ద టెన్షన్ టెన్షన్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎమ్మెల్సీ నామినేషన్ల స్వీకరణ చివర సమయంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, చిత్తూరు ప్రకాశం నెల్లూరు పట్టభద్రులు ఉపాధ్యాయుల నియోజవర్గాల నామినేషన్ స్వీకరణ గురువారంతో ముగిసింది. దీంతో ముందుగా వైకాపా అభ్యర్థి సిపాయి సుబ్రహ్మణ్యం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో నామినేషన్ల చివరి సమయంలో తెలుగుదేశం అభ్యర్థిగా జిల్లా పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు విజయపురానికి చెందిన ధనుంజయ యాదవ్ ఎమ్మెల్సీ దొర బాబుతో కలిసి నామినేషన్ వేయడానికి కలెక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లారు. అయితే ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలు ఏకగ్రీవం అవుతాయి అని భావించిన వైసీపీ నేతలు దీంతో విస్తుపోయారు. అయితే నామినేషన్ దాఖలు చేయడానికి లోనికి వెళ్లిన టిడిపి నేతలు వెలుపలికి వచ్చేంతవరకు వైసీపీ అభ్యర్థి సిపాయి సుబ్రహ్మణ్యంతో పాటు తిరుపతి ఎంపీ గురుమూర్తి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్సీ భరత్ తదితరులు కలెక్టర్ కార్యాలయం వద్దనే వేచి ఉండడంతో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి నెలకొంటుందోనన్న టెన్షన్ వాతావరణం నెలకొంది. అయితే బయట భారీ స్థాయిలో వైసీపీ కార్యకర్తలు వేచి ఉన్నారన్న సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు. ఈ విషయాన్ని పోలీసుల దృష్టి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న చిత్తూర్ డి.ఎస్.పి శ్రీనివాస్ మూర్తి అదనపు బలగాలతో కలెక్టర్ కార్యాలయానికి వచ్చి టిడిపి తరఫున నామినేషన్ దాఖలు చేసిన ధనుంజయ యాదవ్‌తో పాటు టిడిపి కార్యకర్తలను ఎస్కార్ట్ వాహనాల ద్వారా తరలించారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి రెండు నామినేషన్‌లు దాఖలు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేస్తున్న సిపాయి సుబ్రమణ్యం

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న ధనుంజయులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. గురువారంతో నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. వైకాపా అభ్యర్థిగా శ్రీకాళహస్తికి చెందిన సిపాయి సుబ్రహ్మణ్యం నామినేషన్ దాఖలు చేయగా, విజయపురానికి చెందిన ధనుంజయులు తెలుగుదేశం పార్టీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో స్థానిక సంస్థల్లో అధికార పార్టీకి సంపూర్ణ మెజార్టీ ఉండడంతో ఈ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందని వైసీపీ శ్రేణులు భావించాయి. నామినేషన్ల చివరి రోజు తెలుగుదేశం పార్టీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా ధనుంజయులు నామినేషన్ దాఖలు చేయడంతో వైసిపి శ్రేణుల్లో అలజడి నెలకొంది. అయితే వైకాపాకు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల్లో పూర్తి మెజార్టీ ఉండడంతో ఎన్నిక జరుగుతుందా లేదా అనేది ప్రశ్నార్థంగా మారింది. గురువారం వైకాపా అభ్యర్థి సిపాయి సుబ్రహ్మణ్యం అట్టహాసంగా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, తిరుపతి ఎంపీ గురుమూర్తి, చిత్తూరు శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు శ్రీనివాసులు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ భరత్ తదితరులతో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థి అయిన ధనుంజయులు టిడిపి ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి నేత సప్తగిరి ప్రసాద్‌తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.

బ్రిడ్జి చప్టాను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

– తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : శ్రీశైలం ఘాట్ రోడ్ లో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బ్రిడ్జి చప్టాను ప్రైవేట్ బస్సు ఢీకొన్న సంఘటన శ్రీశైలం ఘాట్ రోడ్‌లో తుమ్మలబైలు సమీపంలో గురువారం చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు శ్రీశైలం నుంచి విజయవాడ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ టూరిస్ట్ బస్సు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, బ్రిడ్జి చప్టాను ఢీకొనడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. ప్రాణ నష్టం జరగలేదు. సమాచార అందిన వెంటనే. దోర్నాల ఎస్సై శ్రీనివాసరావు తన సిబ్బందితో అలాగే హైవే మొబైల్ సిబ్బంది, హుటా హుటాన సంఘటనా స్థలానికి వెళ్లి బస్సులు అక్కడ నుంచి తొలగించారు. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో, బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

సీఎంను కలిసిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మాజీ మంత్రి, ప్రకాశం జిల్లా వైసీపీ నాయులు శిద్దా రాఘవరావు, ఆయన తనయులు యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్‌లు గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు.

వైసీపీ టీయూసీ అధ్యక్షుడిగా చిన్న తిరుపతయ్య

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి నియోజకవర్గంకి చెందినటువంటి సియస్ పురం మండలం వైఎస్‌ఆర్సిపి నాయకుడు మేకల చిన్న తిరుపతయ్యని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మరియు కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్సిపి టియూసి అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. మండల నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.

దోర్నాల్లో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి మంత్రి సురేష్ కృషి అభినందనీయం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలలోని ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కృషిచేసిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్‌కు దోర్నాల ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు పరుచూరి సీతారామయ్య ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో తోముంద్రు గాంధీ, బొగ్గరపు రమేష్, పరుచూరి సీతారామయ్యలు మాట్లాడుతూ దోర్నాల్లో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, దోర్నాలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కృషి చేసిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కు,అభినందనలు తెలియజేశారు. దోర్నాల ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలియ జేశారు. అలాగే మంత్రి, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో దోర్నాల నుండి హైదరాబాద్‌కు, బస్సును నడపాలని తెలియచెప్పడంతో వెంటనే స్పందించి దోర్నాల నుండి హైదరాబాదుకు ఆర్టీసీ బస్సును వేసినందుకు అటు మంత్రికి, ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు యోగి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో రేషన్ అధిక నిల్వలు

ఆకస్మిక తనిఖీలో సబ్ కలెక్టర్ గుర్తింపు

విశాలాంధ్ర-అర్ధవీడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో రేషన్ సరుకుల నిల్వలు అధికంగా ఉన్నట్లు సబ్ కలెక్టర్ సేతు మాధవన్ గుర్తించారు. ఆయనకు అందిన సమాచారం మేరకు గురువారం మధ్యాన్నం అర్ధవీడు కస్తూర్బా పాఠశాలకు చేరారు. అప్పటికే విద్యార్థులు భోజనం పూర్తి అయింది. సబ్ కలెక్టర్ వెళ్లిన సమయంలో ప్రిన్సిపాల్ మాలతీ అక్కడ లేరు. ఆయన భోజన శాలను, వంటగదిని తరగతి గదులను పరిశీలించారు. స్టాక్ రూంలో రేషన్ నిలువలు పరిశీలించారు. కూరగాయలు, కంది పప్పు, వంట నూనె తూకం వేశారు. మెనూ రిజిస్టర్ కన్నా రేషన్ నిల్వలు అధికంగా ఉన్నట్లు తెలుసుకున్నారు. విద్యార్థులతో విడివిడిగా మాట్లాడారు. కొద్ది సేపు పాఠాలు భోదించారు. రికార్డులు తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడారు. విషయం తెలుసుకొని వచ్చిన ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. దాదాపు గంటన్నరకు పైగా సమయాన్ని వెచ్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ టి వీరభద్రాచారి, తహశీల్దార్ కె రవిబాబు, రీ సర్వే డీటీ అత్తార్ నాయబ్ హుస్సేన్, ఎంఈఓ ఎండి అబ్దుల్ అజీమ్ పాల్గొన్నారు.

జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడిగా సూరసాని మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : వైయస్సార్ సిపి ప్రకాశం జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా కనిగిరికి చెందిన సూరసాని మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియమిం చారు. సూరసాని మోహన్‌రెడ్డి వైసిపి పార్టీ ఏర్పడినప్పటి నుంచి విధేయుడుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ ఉన్నతకి కృషి చేశారు. కనిగిరి సింగల్ విండో సొసైటీ అధ్యక్షుడిగా రైతులందరికీ అనేక సేవలు అందించారు. సూరసాని మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా రైతు విభాగం అధ్యక్షునిగా ఎన్నిక చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, మంత్రి ఆదిమూలపు సురేష్ ,మాజీ మంత్రి బాలినేని వాసు, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, వైసిపి పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్‌ఆర్సిపి పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

బొట్లపాలెం రైతులకు పొలంబడి



విశాలాంధ్ర-దర్శి : వ్యవసాయ శాఖ అధ్వర్యంలో రైతులకు పొలంబడి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిశీలన విశ్లేషణ నిర్వహించడం జరిగింది. రైతులను 6 గ్రూపులుగా ఎన్నుకొని వారిచేతనే వరి వ్యవసాయంలో చీడపీడలను ఏ విధంగా గుర్తించవలెను మరియు వాటికి ఏ రకమైన మందులను వాడుతున్నారు మేలైన పురుగులు మిత్ర పురుగులు మరియు పంటను హాని చేసే శత్రు పురుగులను గుర్తించడం వీటికి దశల వారీగా తగిన యాజమాన్య పద్ధతులను ఏ విధంగా అవలంబించాలో వారికి అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ప్రభాకర్, ఏఓ (ఎస్టీ.ఎల్) సుచరిత మేడం, ఏఓ బాలకృష్ణ నాయక్, వెంకట్రావు, విఏఎస్ షేక్ మాసుం బాజీ, షేక్ అబ్దుల్ సత్తార్ లు పాల్గొన్నారు.

ఈకేవైసీ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-పీసీపల్లి : 2022-2023 రబీ సీజన్‌కు సంబంధించి ఈ క్రాఫ్ నమోదు చేసుకున్న రైతులు తప్పనిసరిగా సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని మండల వ్యవ సాయ అధికారి వెంకటస్వామి ఓ ప్రకటనలో తెలియజేశారు. మండల ంలో 1250 ఎకరాలు ఈ క్రాఫ్ చేయించుకున్న 368 మంది రైతులు వెంటనే ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని ఈ కేవైసీ నమోదు చేయించుకోపోతే ప్రభుత్వం నుండి పొందే క్రాఫ్ ఇన్సూరెన్స్ రైతు భరోసా ప్రధానమంత్రి కిసాన్ పంట నష్టం తదితర పథకాలు రైతులకు వర్తించవని తెలియజేశారు. గుంటుపల్లి పంచా యతీ పరిధిలో 200, పెదఅలవల పాడు పంచాయతీ పరిధిలో 88, నేరేడుపల్లి పంచాయతీ పరిధిలో 45, పెద ఇర్లపాడు పంచాయతీ పరిధిలో 21 మంది రైతులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని ఈనెల 25వ తారీకులోపు సమీప రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

భద్రతా నిబంధనలను పాటించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నిరంతరం అప్రమత్తంగా ఉండి భద్రతా నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను కట్టడి చేయవచ్చని ఒంగోలు ఆర్.డి.ఓ. శ్రీ విశ్వేశ్వరరావు చెప్పారు. జాతీయ విపత్తుల నిర్వహణా సంస్థ, రాష్ట్ర విపత్తుల నిర్వహణా సంస్థ మరియు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గురువారం టంగుటూరు మండలు, సూరారెడ్డిపాలెంలోని ఐ.ఓ.సి.ఎల్., బి.పి.సి.ఎల్. యూనిట్ల ప్రాంగణంలో నిర్వహించిన ఆఫ్ సైట్ మాక్ ఎక్సర్ సైజ్‌ను ఆయన పర్యవేక్షించారు. ఐ.ఓ.సి.ఎల్.లోని ఒక పెద్ద ట్యాంకర్ నుండి పెట్రోల్ లీక్ అయ్యి ఆవిరి రూపంలో గాలిలో పక్కనే ఉన్న బి.పి.సి.ఎల్. యూనిట్ వైపు వెళ్లడంతో బి.పి.సి.ఎల్. సిబ్బందిని అప్రమత్తం చేశామని, ఈలోపు బి.పి.సి.ఎల్. యూనిట్కు సమీపంలో ఉన్న ఒక హోటల్లో అగ్గిపుల్ల వెలిగించడంతో మంటలు చెలరేగి, బి.పి.సి.ఎల్. యూనిట్కు వెలుపల ఉన్న పెట్రోల్ బంక్లో ఆయిల్ అన్లోడ్ చేస్తున్న ట్యాంకర్ కు మంటలు అంటుకున్నట్లు సన్నివేశాన్ని సృష్టించి వీటిని అదుపు చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహించామని అధికారులు చెప్పారు. పూర్తి స్థాయి పరికరాలతో అగ్నిమాపక, ఎన్.డి.ఎం.ఏ., ఎస్.డి.ఎం.ఏ. బృందాలు రంగంలోకి దిగి నీరు, సోమ్ ద్వారా మంటలను అదుపుచేయడంతోపాటు అస్వస్థతకు గురైనవారిని అంబులెన్స్లో ఒంగోలు జి.జి.హెచ్.కి తరలించిన సన్నివేశాలు ఆవిష్కృతమయ్యాయి. క్రైసిస్ మేనేజ్మెంట్ సెంటర్ మంచి ఈ ఆపరేషను అధికారులు పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేశారు. అనంతరం తూర్పు నాయుడుపాలెంలోని పాఠశాలలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో ఆయా యూనిట్లలోని సిబ్బందికి, సహాయక చర్యలకు ఆటంకం కలుగకుండా సహకరించాల్సిన విధానంపై స్థానిక ప్రజలకు తెలియజేసేటా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు మాట్లాడుతూ ప్రమా దాలు జరిగిన తరువాత వాటిని కట్టడి చేయడం కంటే ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ఉత్తమమని చెప్పారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. పదవ బెటాలియన్ ఇన్స్పెక్టర్ శివకిరణ్ మాట్లాడారు.

మిలటరీ సర్వీస్ పే అందరికి సమానంగా ఉండాలి

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రంలోని మాజీ సైనికుల కార్యాలయంలో కెప్టెన్ అంకన్న అధ్వర్యంలో మాజీ సైనికుల ఓన్ ర్యాంక్ వన్ పింఛను 2 గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కెప్టెన్ జీసి అంకన్న మాట్లాడుతూ జేసిఓస్/ఓ ఆర్ కు 1973 వరకు 70 శాతం పెన్షన్ వచ్చేదని దానిని 50కు పెన్షన్ తగ్గించడం అన్యాయమన్నారు. దశాబ్దాల పోరాటం తర్వాత జేసిఓస్/ఓఆర్ కు తగ్గిన పెన్షన్ స్థానంలో వన్ ర్యాంక్ వన్ పింఛను ద్వారా న్యాయం జరుగుతుందని భావిస్తే, అందులో అన్యాయం జరిగిందని, సెప్ నుంచి హావల్దర్ ర్యాంక్ వరకు అరకొర పెంచి, జేసిఓస్/హెచ్ సి ఓస్ కు పెన్షన్ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కన్వీనర్ యస్. వేణు గోపాల్ మాట్లాడుతూ వాలంటరీ రిటైర్మెంట్ వారికి మరియు రిజర్విస్ట్ పించనర్స్ కు వన్ ర్యాంక్ వన్ పింఛను పరిధి లోకి తీసుకు రావాలన్నారు. మిలిటరీ సర్వీస్ పే అందరికీ ఒకే విధంగా ఉండాలని కోరారు.మార్కాపురం సంఘం అధ్యక్షులు హరి నారాయణ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్/పే రివిజన్ కమిటీలో జేసిఓస్/ఓ అర్ ను భాగస్వాములు చేయాలన్నారు. రాచర్ల మాజీ సైనికుల సంఘం ఉపాధ్యక్షులు కెప్టెన్ యం దేవిడ్ మాట్లాడుతూ దిసభిలిటీ పెంచనర్స్‌కు మరియు ఫ్యామిలీ పెంచనార్స్ కు మెరుగైన పెన్షన్ ఇవ్వాలని కోరారు.

పేద దివ్యాంగురాలికి సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం కొత్తపల్లికి చెందిన కరుణకుమారి వికలాంగురాలు ఆమె భర్త రూబెన్ కూడా అందుడు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు వెంకటలక్ష్మి పద్మావతి ఏజెన్సీస్ అధినేత సాని కొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పెన్నా సిమెంట్ వారి ఆర్థిక సాయంతో గురువారం ట్రై సైకిల్ పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా దర్శి తహసిల్దార్ శ్రావణ్ కుమార్ పాల్గొని పంపిణీ చేశారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వికలాంగులు పై ఉండడం వారికి పెన్నా సిమెంట్ ఆధ్వర్యంలో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచి రాము యాదవ్ పెన్నా సిమెంట్ మేనేజర్లు శ్రీనివాస్ సాంబశివరావు, అనిల్ పాల్గొన్నారు.

పోషణ అభియాన్ పథకం తల్లి బిడ్డలకు వరం



విశాలాంధ్ర-సింగరాయకొండ : పోషణ అభియాన్ పథకం బాలింతలకు పిల్లలకు ఓరమని శివారెడ్డి పేర్కొన్నారు. మండలం లోనిపాత సింగరాయకొండ పంచాయితీ మల్లికార్జున నగర్ గిరిజన కాలనీలోని అంగన్వాడి కేంద్రాన్ని గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, కార్యవర్గ సభ్యురాలు వసుంధర, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మలినేని గీతాంజలి, ప్రధాన కార్యదర్శి ప్రియ రాధిక, మండల అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసులు, మండల కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రావు,కుంచాల ప్రసాద్ పాల్గొని చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం పరిశీలించారు. తల్లులకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తేనే ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారని ఆరోగ్య వంతమైన భారతదేశం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని దానిలో భాగంగానే పోషణ అభియాన్ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తుంది అని, ప్రతి తల్లి తన బిడ్డలకు పౌషిక ఆహారం అందే విధంగా చూసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులతో కలిసి భోజనాన్ని పరిశీలించి చిన్నారులకు తామే స్వయంగా తినిపించారు. అనంతరం శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొనకనమిట్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పొదిలి ఐశ్వర్య అను విద్యార్థిని జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ బహుమతి సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీన ఒంగోలు సెయింట్ జేబీఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు మా పాఠశాల విద్యార్థిని పొదిలి ఐశ్వర్య గైడ్ టీచరు పద్మజా తయారుచేసిన వివిధ ఆకృతులు ఉపరితల వైశాల్యాలు అను ప్రాజెక్టుకు జిల్లాస్థాయిలో మూడో బహుమతి లభించడం పట్ల గురువారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు అధ్యక్షత మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థినికి జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మీ గురుస్వామి మాట్లాడుతూ మా విద్యార్థి ప్రదర్శించిన ప్రాజెక్టుకు మూడో బహుమతి లభించడం పట్ల మా ఉపాధ్యాయులు విద్యార్థుల చదువు పట్ల చూపుతున్న శ్రద్ధ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.రామారావు, రవికుమార్, యుద్ధం శ్రీనివాసులు, నారాయణరెడ్డి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

ప్రకాశం జిల్లా కురిచేడు మండలము కురిచేడు గ్రామపంచాయతీలోని గొల్లపాలెం గ్రామానికి చెందిన **ముప్ప రమేష్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు** అనువారు **15-02-2023** కురిచేడు బస్టాండు సెంటరు నుండి కురిచేడు రైల్వే స్టేషనుకు ప్రయాణిస్తుండగా నా సంచి నుండి పదవ తరగతి మార్కులిస్టు మరియు ఇంటర్మీడియట్ మార్కు లిస్టు ఒరిజినల్ సర్టిఫికెట్లు మార్గమధ్యంలో పోయినవి. నేను కురిచేడు రైల్వేస్టేషన్లో సంచి చూడగా అందులో పై రెండు సర్టిఫికెట్లు ఎక్కడో పోయాయని గ్రహించి మరల కురిచేడు రైల్వే స్టేషన్ నుండి కురిచేడు బస్టాండ్ సెంటర్ వరకు వెతుకుతూ వచ్చాను. కానీ ఎక్కడా కనిపించలేదు. మార్గ మధ్యంలో అందరినీ అడిగినాను. ఎవ్వరు మాకు దొరకలేదని చెప్పినారు. ఎవరికైనా పై రెండు సర్టిఫికెట్లు దొరికిన యెడల నా యొక్క ఫోన్ నెంబర్ **9000219192**కు ఫోన్ చేసి ఇవ్వగలరని ఆశిస్తూ ప్రార్థించుచున్నాను.

యూనియన్ బ్యాంక్ కస్టమర్లకు సదవకాశం

విశాలాంధ్ర-కొమరోలు : యూనియన్ బ్యాంక్ కస్టమర్లకు యూనియన్ బ్యాంక్ సదవకాశం కల్పిస్తుంది. ఇక ప్రతి బుధవారం గోల్డ్ లాగిన్ డే సందర్భంగా గోల్డ్ లోన్ తీసుకునే కస్టమర్లకు ప్రత్యేక అవకాశం కల్పిస్తుంది. ముఖ్యంగా మూడు లక్షల వరకు గోల్డ్ లోన్ తీసుకునే కస్టమర్లకు పొలం పట్టాదారుడు పాసు పుస్తకం లేకపోయినా గోల్డ్ లోన్ తీసుకునే వారికి అవకాశం కల్పిస్తుంది. వడ్డీ రేటు కూడా పట్టా పుస్తకం దారుడికి బుధవారం లోన్ తీసుకునే వారికి ఒకే విధంగా వర్తిస్తుందని యూనియన్ బ్యాంక్ కొమరోలు బ్రాంచ్ మేనేజర్ సింధు పృధ్వినాథ్ తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకొని ప్రతి బుధవారం కల్పించు గోల్డ్ లోన్స్ పొందాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా భరత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హనుమంతునిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రజిని కుమారుడు సాయి భారత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కనిగిరి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఉన్న టీడీపీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌లో గురువారం ఉచితంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి సొంత నిధులతో ఉచితంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరు కలిసి సాని కొమ్ము సాయి భరత్‌రెడ్డిని జన్మదిన వేడుకలు సందర్భంగా నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో, భోగభాగ్యాలతో బాగా చదువుకొని పైకి రావాలని టీడీపీ నాయకులందరూ సాయి భరత్‌రెడ్డిని ఆశీర్వదించడం జరిగింది.

రేగలగడ్డ వివాహ వేడుకల్లో బొల్లా, కోటపాటి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బలిజపాలెంలో గురువారం రేగలగడ్డ కోటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్‌లు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట చిన వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, మోరుబోయిన హుస్సేన్ రావు, ఇరి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి నరసింహులు, దారపనేని సుబ్బారావు,మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య పాల్గొన్నారు.

మాజీ మంత్రి బాలినేనిని కలిసిన తాళ్లూరు నేతలు

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డిలతో కలిసి తాళ్లూరు మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి గురువారం మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి బొకేతో సన్మానించారు. మర్యాదపూర్వకంగా మాత్రమే బాలినేని శ్రీనివాస్ రెడ్డిని కలిసినట్లు నేతలు తెలిపారు. బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వేరుశనగలో యాజమాన్య పద్ధతులతో ఆశించిన దిగుబడి

విశాలాంధ్ర-తాళ్లూరు : వేరుశనగ సాగులో తగిన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే ఆశించిన దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో గురువారం ఆయన క్షేత్ర పర్యటన సందర్భంగా వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వేరుశనగలో సాధారణంగా మొదలు కుళ్ళు తెగులు, లేత ఆకు మచ్చ తెగులు, ముదురు ఆకు మచ్చ తెగులు, తుప్పు తెగులు, కుంకుమ తెగులు, వేరు కుళ్ళు తెగులు ,కాండం కుళ్ళు తెగులు ,వైరస్ తెగులు, తదితర అనేక రకాల తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉందని వీటి నివారణకు రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆయన తెలిపారు. ఇలాంటి తెగుళ్ల నివారణకు రైతులు ట్రైకోడెర్మా విరిడి 2 కిలోలు, 90 కిలోల పశువుల ఎరువులో మరియు 10 కిలోల వేప పిండితో కలిపి గోనె సంచులతో కప్పి ఉంచాలని, ఆ విధంగా కప్పి ఉంచి 3 రోజులు నీరు చల్లుతూ, 15 రోజుల తర్వాత విత్తేముందు పొలంలో కలయవేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్ ,రైతులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్ద పీట

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

విశాలాంధ్ర-ఒంగోలు : శాసనమండలిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంబంధించి వైయస్ జగన్ కల్పిస్తున్న ప్రాధాన్యత ఆయా వర్గాల అభివృద్ధి పట్ల వైయస్ జగన్‌కు ఉన్నచిత్తశుద్ధిని, దూరదృష్టిని తెలియచేస్తోందని ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. పాదయాత్రలో వెనుకబడిన సామజిక వర్గాలను చట్టసభలలోకి తీసుకువస్తానంటూ వాగ్దానం ఇవ్వడమే కాదు నేడు వారిని తన పక్కనే కూర్చునే విధంగా చేస్తున్న ఘనత వైయస్ జగన్‌ది అన్నారు. శాసనమండలి అనే కాదు స్థానికసంస్థలు, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులనే కాదు,రాజ్యసభ, మంత్రిమండలి వరకు అన్నింటా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే అందులోను మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. దేశంలోని రాజకీయపార్టీలు బలహీనవర్గాలంటే కేవలం ఓటుబ్యాంకు, ఎన్నికల సమయంలో వాడుకునే పనిముట్లు అని భావిస్తుంటాయి. వారు కేవలం పనిముట్లు కాదు, ఓటు బ్యాంకు మాత్రమే కాదు వారికి పరిపాలనలో నిజమైన భాగస్వామ్యం అందించినప్పుడే సామాజికన్యాయం సాధ్యం అని అంబేద్కర్ భావజాలాన్ని నమ్మి ఆచరణలో చూపుతున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మొత్తం 36 ఎమ్మెల్సీ స్థానాలు వైయస్సార్ సిపి గెలుచుకోగలిగితే వాటిలో 25 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రతినిధులేనని ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేవిధంగా ఆ వర్గాలకు వైయస్ జగన్ స్థానం కల్పించారన్నారు. తాజాగా 18 స్థానాలలో శాసనమండలి అభ్యర్థులను ప్రకటిస్తే అందులో పదకొండు మంది బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒకరు ఎస్టీ అంటే 14 స్థానాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చారు. ఈ విధంగా కేటాయించి బీసీలంటే బ్యాక్ వార్డ్ కాదు బ్యాక్ బోన్ అని తాను నిత్యం చెప్పే నినాదాన్ని నిజం చేశారన్నారు.ఐదుగురు ఉప ముఖ్యమంత్రులుగా ఉంటే వారిలో నలుగురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే. మొత్తం మంత్రివర్గంలో నేడు 70 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీవర్గాల వారే అన్నారు. రాజ్యసభ స్థానాలలో నాలుగు స్థానాలను బీసీలకు ఇచ్చారు. చంద్రబాబు హయాంలో తన రాజకీయజీవితంలో బీసీలను ఓటుబ్యాంకుగా వాడుకుని వదిలేశారన్నారు. వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన తొలి పర్యాయంలోనే నలుగురు బీసీ నేతలను రాజ్యసభకు ఎంపిక చేశారన్నారు. శాసనసభ స్పీకర్ గా బీసీ, శాసనమండలి ఛైర్మన్‌గా ఎస్సీ, మండలి డిప్యూటి ఛైర్ పర్సన్ గా ఒక మైనార్టి మహిళ, ఇలా రాజ్యాంగ పదవులు సైతం ఆ వర్గాలకే ఇచ్చారనన్నారు. జడ్పీ ఛైర్మన్ లుగా 13 మందిలో 69 శాతం మంది అంటే 9 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల వారే అన్నారు. నగర మేయర్లుగా 14 మంది ఉంటే అందులో 86 శాతం మందిని ఆ వర్గాల వారినే ఎంపిక చేశారన్నారు. 87 మున్సిపల్ ఛైర్మన్ లు ఉండగా 84 స్థానాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపొందితే, వాటిలో 73 శాతం మందిని ఆ వర్గాల వారినే ఎంపిక చేశారన్నారు. 648 మండలాలకు గాను 637 ఎంపీపీ లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటే వారిలో 431 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉన్నారన్నారు. అందువల్ల అభివ ృద్ధి కి కేరాఫ్ అడ్రస్ గా ఆంధ్ర ప్రదేశ్ అనే నినాదాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుని పై ఉందన్నారు.

'యలమంద'కు దళిత నాయకుల నివాళి

విశాలాంధ్ర-చీమకుర్తి : ఎంఆర్‌పిఎస్ నాయకులు మందా యలమంద మరణం దళిత జాతికి తీరనిలోటని చీమకుర్తి మండల జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు పేర్కొన్నారు. చీమకుర్తి మండలం దేవరపాలెం గ్రామంలో ఎలమంద సంతాప సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యావంతుడైన ఎలమంద దళితుల అభ్యున్నతికి పాటు పడాలని సమస్యలను సమర్థ వంతముగా ఎదుర్కోవాలని పట్టుదలగా నిలిచిన వ్యక్తిఅని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్స్ పాటిబండ్ల గంగయ్య మాట్లాడుతూ మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకులుగా ముందుండి నడిపిన వ్యక్తిగా మంచి ఆదరణ కలిగిన వ్యక్తిగా పేరుందారని అన్నారు. ప్రకాశం జిల్లా గిరిజన అభివృద్ధి కమిటీ చైర్మన్ పేరం శ్రీనివాసరావు మాట్లాడుతూ విలువలతో కూడిన పోరాటంలో చేయడంలో ముందుండే మంచి నాయకుడు మంద ఎలమంద అని మంచి మిత్రుని కోల్పోవడం ఎంతో బాధాకరంగా ఉందని అన్నారు. తొలుత స్థానిక నాయకులు యలమంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపాల్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య ప్రజాకవి పిన్నికి శ్రీనివాసరావు, జేఏసి ప్రధాన కార్యదర్శి చింతల పాలెం యలమంద బాబు, ఎమ్ఆర్‌పిఎస్ మండల నాయకులు బక్కారత్నం, దాసరి రవి, మరియు దేవరపాలెం గ్రామం స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'ఉపాధి' కల్పించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఉపాధి దర్శి క్లస్టర్ ఏపీడి పద్మశ్రీ పేర్కొన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రతిరోజు మూడు వేల మందితో పనులు చేయించేలా ప్రతిపాదన చేయడం జరిగిందని ప్రతిరోజు 2000 మంది మాత్రమే పనులు చేస్తున్నారని సిబ్బంది ఆమెకు తెలియజేశారు. వచ్చే వారం కల్లా మూడు వేల మందితో పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నూతనంగా ఎన్ఎంఎంఎస్ యాప్‌లో రోజుకి రెండుసార్లు కూలీల ఫోటోలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. రోజులు నాలుగు గంటలు పనులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనికి వచ్చే ప్రతి ఒక్కరి ఫోటో యాప్‌లో నమోదు చేయాలన్నారు. కూలీల మస్టర్ నమోదులో అవకతవకలకు పాల్పడితే అట్టి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ విధుల నుండి తీసివేయడం జరుగుతుందన్నారు. అనంతరం పసుపుగల్లు, సింగనపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. ఏపీవో కే కొండయ్య, ప్లాంటేషన్ సూపర్వైజర్, శైలేష్ ఆంద్రియ, టెక్నికల్ అసిస్టెంట్లు సుధాకర్, అశోక్, రూతమ్మ పాల్గొన్నారు.

ఉన్నత విద్యను అభ్యసించడానికి పదవ తరగతి కీలకం

- ఎస్సై ప్రసాద్ రావు

విశాలాంధ్ర-కనిగిరి : ఉన్నత విద్యను అభ్యసించడానికి పదవ తరగతి కీలకమని కనిగిరి ఎస్సై దాసరి ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక నారాయణ కళాశాలలో జరిగిన పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్ చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సై ప్రసాదరావు మాట్లాడుతూ పదోతరగతితో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చినమస్తాన్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు బాగా చదివి మంచి మార్కులు సాధించి చదుకున్న కళాశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకొరావాలన్నారు. ప్రకాశం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏజీఎం పెద్దిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి లాంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, విలువలతో కూడిన విద్యనందిస్తున్నామన్నారు. అనంతరం ప్రతిభ చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దోర్నాల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సూరవరం గండి వీరారెడ్డి అధ్యక్షతన గురువారం దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, మరియు భ్రమరాంబ మల్లికార్జున, వసంత డిగ్రీ కాలేజీ పట్టభద్రుల ఓటర్లను కలిసి బిజెపి పార్టీ బలపరిచిన సన్నారెడ్డి దయాకర్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తూ మిస్సిడ్ కాల్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ బొచ్చు మల్లారెడ్డి, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ సింగా ప్రసాద్, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు కాసిం పీరా, సింగ శ్యామ్, ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ గృహాలు ఉగాదిలోపు పూర్తిచేయాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : జగనన్న కాలనీ గృహాలను ఉగాది లోపు పూర్తి చేయాలని ఎంపీడీవో కే రాఘవేంద్ర కోరారు. స్థానిక వెలుగు కార్యాలయం నందు గురువారం వివోఏలతో సమీక్ష సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 248 గృహాలు లక్ష్యంగా ఉందన్నారు. ఈ లక్ష్యం పూర్తి చేయడానికి వివో ఏలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కాలనీ గృహాలు ఆర్‌సిఆర్ ఎల్ దశలలో ఉన్న వాటికి గ్రామ సంఘాల ద్వారా ఒక్కో గృహానికి 10వేల రూపాయల రుణా సహాయం అందించి గృహాలు త్వరగా పూర్తి చేసేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శీలం శ్రీనివాసరావు, వెలుగు ఏపిఎం బి.సుధాకరరావు, సీసీలు లక్ష్మి, ఝాన్సీరాణి, శ్రీనివాసులు, రామాంజనేయులు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

దారంవారిపాలెం గ్రామంలో పర్యటించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-తాళ్ళూరు : ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ బుధవారం రాత్రి మండలంలోని దారంవారిపాలెం గ్రామంలో పర్యటించారు. ఆమె గ్రామ సర్పంచ్ మంచాల వెంకటేశ్వర్‌రెడ్డి కుమారుడు రాజశేఖర్‌రెడ్డి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ పూలు చల్లి ఆమెను అపూర్వంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోళ్ళపాటి మోషే, గ్రామ సర్పంచ్ మంచాల వెంకటే శ్వరరెడ్డి, ఉప సర్పంచ్ దారం ఇంద్రసేనారెడ్డి, వైసీపీ నాయకులు గుజ్జుల యోగిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జానకిరెడ్డి ఇతర వైసీపీ నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి(చందన), కే శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఒంటరి మహిళ పింఛన్ పునరుద్ధరణ

విశాలాంధ్ర-చీమకుర్తి : మండలంలోని కూనంనేనివారి పాలెం గ్రామంలో ఒంటరిగా జీవిస్తున్న మహిళ లొండే రాధ ఫించన్‌ను ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారులు తొలగించారు. సంభంధిత అధికారులతో సంప్రదించి నిబంధనలను సవరించి పింఛన్‌ను మంజూరు చేయించి స్థానిక ఎంపిపి కార్యాలయం నందు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు ఇరువురు చేతుల మీదుగా లబ్ధిదారు రాధకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకే వైద్య శిబిరం ఏర్పాటు

ప్రారంభోత్సవంలో మద్దిశెట్టి రవీంద్ర

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రజల ఆరోగ్య పరిరక్షణకే ప్రఖ్యాత వైద్యులచే వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సహకారంతో ఒంగోలుకు చెందిన కిమ్స్ వైద్యశాల వైద్య నిపుణులచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ మద్దిశెట్టి రవీంద్ర మాట్లాడుతూ వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ప్రజలు వారికి సంబంధించిన వ్యాధి లక్షణాలు ఉన్నవారు వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. వైద్యశాలకు చెందిన డాక్టర్ రామాంజనేయులు తదితర వైద్య బృందం పీఆర్వో జి గురవయ్య తదితరులు పాల్గొని 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించడమే కాక ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, సొసైటీ అధ్యక్షులు వలసా రెడ్డి, సర్పంచులు కాలేశావలి, సుమలత శ్రీకాంత్ రెడ్డి ,బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ బాలకోటయ్య, గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు జయరామిరెడ్డి, తూము రవి, సుబ్బారావు, మేకల చార్లెస్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా నూతన విద్యాశాఖ అధికారి పి రమేష్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డైరీ మరియు నూతన క్యాలెండర్ను ప్రకాశం భవనము నందు గురువారం ఆవిష్కరించినారు. రాష్ట్ర బాధ్యులు ఓగిరాల వెంకటేశ్వర్లు, చెడిపోతు వెంకటేశ్వర్లు అన్ని డివిజన్లో పనిచేసే అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాట్సప్ గ్రూప్ అధినేత బాదం రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడూరు వెంకటరావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి కే రమేష్, మహిళా కార్యదర్శి జయ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన విద్యాశాఖ అధికారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా షేక్ సైదా

విశాలాంధ్ర-కురిచేడు : వైయస్సార్ పార్టీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విభాగాల అనుబంధ సంఘాల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా జరిగిన సందర్భంగా దర్శి నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా కురిచేడు గ్రామానికి చెందిన షేక్ సైదాను నియమించారు. ఇతను రాష్ట్ర మత్స్యకారుల సలహా సంఘం అధ్యక్షులుగా ఉన్నారు. మత్స్యకారులకు వెలలేని సేవలు చేసి మంచి గుర్తింపు ఆదరాభిమానాలు పొందారు. అలాగే ఇతను వైయస్సార్ పార్టీ ఆవిర్భావము నుండి పార్టీకి సేవలు చేస్తూ దరిశి నియోజకవర్గంలో మంచి గుర్తింపు పొందిన నాయకుడిగా ఎదిగారు. దరిశి నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాలకు అత్యంత సన్నిహితుడుగా ఉంటూ పార్టీ ఎదుగుదలకు అశేష కృషి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో దరిశి నియోజకవర్గంలో జరిగే ప్రతి పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీని ముందుకు తీసుకుపోతున్న తరుణంలో ఇతనును గుర్తించి పదవులు వస్తున్నట్లు తెలుస్తుంది. ఇతను కురిచేడు గ్రామములో ప్రతి నిత్యము వారి ఇంటి తలుపు తట్టిన పేదలకు నగదు వస్త్ర మాట సాయం అడిగిన వారికి నాకు చేతకాదు అనే మాట నోటరాదు. చేతనైనంత వరకు చేస్తూ ఉంటారు ఇలాంటి వారికి పదవులు వస్తూ ఉంటాయి అనేందుకు సందేహం లేదు ఈ సందర్భంగా సాంస్కృతిక విభాగాల అనుబంధ సంఘాల అధ్యక్షులు సైదా మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ఆవిర్భావము నుండి నేను పార్టీలో బాధ్యతగా పనిచేయడం వలన నన్ను గుర్తించి మన ఎమ్మెల్యే మంచి మనిషి సహోదరుడు పేదల పెన్నిధి నిగర్వి మన మద్దిశెట్టి వేణుగోపాల్ నాకు ఈ పదవి రావడానికి అశేష కృషి చేసి నాకు ఇప్పించారని వారికి నా జీవితాంతం రుణపడి ఉంటానని వారు చేసిన సహాయము మరిచిపోలేనిదని వారి వెంట ఉంటానని ఈ సందర్భంగా అన్నారు.

రిటైర్డ్ ఉద్యోగి పెన్షన్‌పై విచారణ

విశాలాంధ్ర-కురిచేడు : గ్రామపంచాయతీలో రిటైర్డ్ ఉద్యోగి కంభంపాటి కోటయ్య పెన్షన్ మంజూరు కావడానికి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ కార్యాలయమునకు రూ 4,31, 341 రూపాయలు డీడీ తీసి పంపవలసి ఉంది ఈ నగదును కార్యాలయం సిబ్బంది గోల్మాల్ చేసి పెన్షన్ ఫైలు పంపించారు. ఈ విషయంపై రిటైర్డ్ ఉద్యోగి కంభంపాటి కోటయ్య గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులను నిలదీశాడు. ఈ విషయం కొన్ని దినపత్రికలో వార్త వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా స్థాయి అధికారులు కనిగిరి డిపిఓ గుత్తా శోభన బాబును విచారణ నిమిత్తం పంపగా గురువారం కురిచేడుకి వచ్చారు. రికార్డులు పరిశీలించగా అందులో 21 కామ 22 రికార్డు బుక్కులు ఆడిట్ నిమిత్తం జిల్లా డిఎల్పిఓ కార్యాలయానికి పంపినట్టు తెలిపారు వదుపరి విచారణ నిమిత్తం వస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లా అధికారులు పెన్షన్ విషయంలో మాత్రమే విచారణకు పంపినట్లు తెలుస్తుంది. జిల్లాస్థాయి అధికారులు కురిచేడు గ్రామపంచాయతీ కార్యాలయములో జరుగుతున్న నిధులు గోల్మాల్ బాగోతంపై దృష్టి సారించి పూర్తిస్థాయిలో విచారణ జరిపిన యెడల తీగ లాగిన కొద్దీ డొంక బయటపడ్డట్టుగా మొత్తం అవినీతి బహిర్గతం అవుతుందని నగదు గోల్మాల్ చేసిన అవినీతిపరులు బయటకు వస్తారని కొందరు అధికారులు కూడా సస్పెండ్ అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చెప్పుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చాంద్ బి, ఈవోఆర్‌డి సరేష్ ఉన్నారు.

'పేస్'లో ముగిసిన వర్క్ షాప్

విశాలాంధ్ర-ఒంగోలు : గత మూడు రోజులుగా పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్యు స్కిల్స్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో టెక్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఎడ్యు స్కిల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ వివేక్ రంజన్ విభిన్న క్లౌడ్ టెక్నాలజీల పై అవగాహన కలిగించారు. ఫాలో ఆల్టో కంపెనీ గ్లోబల్ ఆపరేషన్ అనలిస్ట్ అభిర్ నాయక్ పాల్గొని అమెజాన్ వెబ్ సర్వీసెస్ సాంకేతికతకు సంబంధించిన వివిధ అంశాలపై శిక్షణను ఇచ్చారు. అమెజాన్ వెబ్ సర్వీస్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ దీప్తి చీమకుర్తి క్లౌడ్ టెక్నాలజీ రంగంలో ఉన్న ఉపాధి అవకాశములు వివిధ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ గురించి వివరించారు. సర్టిఫికేషన్ ప్రోగ్రాములు విజయవంతంగా పూర్తి చేశారు. వందలాది మంది విద్యార్థినిలు ఈ వర్క్ షాప్‌లో పాల్గొని అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో సర్టిఫికేషన్ ప్రోగ్రామును విజయవంతంగా పూర్తి చేశారు. ముగింపు సభలో పాల్గొన్న కళాశాల సెక్రటరీ మరియు కర్సాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఏడబ్ల్యూఎస్ సర్టిఫికేషన్ పూర్తి చేయటం వలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మరింత పెరుగుతాయని తెలియజేశారు. సాఫ్ట్వేర్ పరిశ్రమలో మారుతున్న ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా ఇండస్ట్రీ ఎక్స్పర్ట్స్ తో ఈ విధమైన శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆర్ వీరాంజనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కె రూప అక్కేష్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మద్దిశెట్టి

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర మండలంలోని దారంవారి పాలెం గ్రామంలో జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సర్పంచ్ మంచాల వెంకటేశ్వర్ రెడ్డి కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, దర్శి ఏఎంసీ మాజీ చైర్మన్ తాళ్లూరు వైసీపీ కన్వీనర్ యిడమ కంటి వేణుగోపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు వలి, సుమలత శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ సరస్వతీ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.